RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 340 పేజీలు - 08 గురువారం 30 అక్టోబర్ 2025

## మూసీనదికి వరదపోటు

### - ఏడుగేట్లు ఎత్తి నీటి విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్29:** నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జూలూరు–రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పోచంపల్లి– బీబీనగర్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయా యి. దీంతో వాహనదారులు బీబీనగర్, భువనగిరికి వెళ్లేందుకు పెద్ద రావులపల్లి నుండి చుట్టూ తిరిగి వెళుతున్నారు. మూసీ ఉధృతితో అధికారులు ఇరు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. అధికారులు పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లో సంచరించవద్దని మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి సూచించారు.



## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

### - రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్


2లో

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

- తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



**తొలి అక్షరం/పట్నా, అక్టోబర్ 29 :** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే మిగతా2లో...

## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం





**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్29:** మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మిగతా2లో...

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

### అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం



**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 29 :** తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మిగతా2లో...

## బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

- నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు



**తొలి అక్షరం/పాట్నా, అక్టోబర్ 29 :** నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం మిగతా2లో...

## మరో 51మంది మావోల లొంగుబాటు


2లో

## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

### కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం


2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ





**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 29 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరు ద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ మిగతా2లో...



## అవసరమైతే తప్ప బయటకు రావద్దు

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అధఙాకరులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 29 :** భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, మిగతా2లో...

## మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు


2లో

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 29 :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷ైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

(మొదటి పేజీ తరువాయి)

వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు.

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్29:** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్ధిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్ధిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్‌ఎఫ్, ్ర÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.


# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

(మొదటి పేజీ తరువాయి)

అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..
# 31 నుంచి కేటీఆర్ రోడ్‌షోలు..!

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్29:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా ఈ నెల 31 నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. శుక్రవారం నుంచి నవంబర్ 9 వరకు పలుచోట్ల రోడ్‌షోలు చేపట్టనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్టోబర్ 31న షేక్‌పేట్, నవంబర్ 1న రెహమత్ నగర్, నవంబర్ 2న యూసుఫ్‌గూడ, నవంబర్ 3న బోరబండ, నవంబర్ 4న సోమాజిగూడ, నవంబర్ 5న వెంగళరావు నగర్, నవంబర్ 6న ఎర్రగడ్డ డివిజన్లలో వరుసగా రోడ్ షోలు నిర్వహిస్తారు. నవంబర్ 8న షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, రెహమత్ నగర్ డివిజన్లలో రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొంటారు. నవంబర్ 9న షేక్‌పేట్ నుంచి బోరబండ వరకు బైక్ ర్యాలీలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్నారు. ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్ల వద్దకు వెళుతూ ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు చేపడుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని నేతలు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ ఓటర్ల దృష్టికి తీసుకెళ్తూ.. ప్రచారం నిర్వహిస్తున్నారు.




# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు.

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

(మొదటి పేజీ తరువాయి)

విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశిరచిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి సత్య అనగాని సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# మరో 51మంది మావోల లొంగుబాటు

**తొలి అక్షరం/రాయ్‌పూర్,అక్టోబర్ 29 :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్29:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్29:** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై జి.ఉపేందర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో–తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం), అక్టోబర్29:** తుఫాను తీవ్రత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, తొర్రూరు పట్టణ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై జి. ఉపేందర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసులు సూచించారు.**ప్రజలకు ఎస్సై ఉపేందర్ సూచించిన ముఖ్య భద్రతా చర్యలు:** అనవసర ప్రయాణాలు వద్దు: అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ కూడా ఇళ్లలో నుంచి బయటికి రావద్దని ఆయన స్పష్టం చేశారు.**నీటి వనరుల వద్దకు వెళ్లవద్దు:** పొంగి పొర్లుతున్న జలపాతాలు, చెరువులు, కుంటలు, కెనాల్ కాలువల వద్దకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని హెచ్చరించారు.వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు: వరద నీటితో ప్రమాదకరంగా ప్రవహించే మత్తడి వాగులను దాటే ప్రయత్నం అస్సలు చేయరాదు.**ప్రయాణంలో జాగ్రత్త:** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు, వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను గమనించి, జాగ్రత్తగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.మీ రక్షణే మా బాధ్యత: ప్రజలు పోలీసులకు సహకరించి, భద్రతకు సంబంధించిన అన్ని సూచనలను పాటించాలి అని ఎస్సై జి. ఉపేందర్ విజ్ఞప్తి చేశారు.పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్ల దగ్గర నిలబడటం లేదా ఆశ్రయం తీసుకోవడం చేయవద్దు. అవి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉంది.వర్షం సమయంలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరకు వెళ్లవద్దు. తెగిపడిన విద్యుత్ తీగలను తాకరాదు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి.అత్యవసర సహాయం లేదా సమాచారం కోసం స్థానిక పోలీసులకు లేదా అత్యవసర సేవల నంబర్‌కు కాల్ చేయవచ్చు.


# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-తహశీల్దార్,ఎంపీడీవో విజ్ఞప్తి**

**-అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దు**

**-తహశీల్దార్ జి.శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో–తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),అక్టోబర్29:** రాష్ట్ర వ్యాప్తంగా విజృంభిస్తున్న మొంథ తుఫాన్ తీవ్రత నేపథ్యంలో, తొర్రూరు మండల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఎవరూ కూడా బయటకు రావద్దని తహశీల్దార్ జి.శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గిరిధవార్ నజీమొద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.**అధికారుల పర్యవేక్షణ, రక్షణ చర్యలు:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో గిరీధర్ లు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న చెరువులను జిపిఓలు, పోలీసులతో కలిసి పర్యవేక్షించారు.కంటాయపాలెం మరియు గుర్తూరు రోడ్డు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భారీ కేడులను ఏర్పాటు చేశారు.గుర్తూరు నుండి సోమారం వెళ్లే మార్గంలో ఉన్న ఈదుల వాగును కూడా పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి వాగులో కొద్దిగా నీరు ప్రవహిస్తోందని అధికారులు తెలిపారు.**సహాయక సిబ్బంది అందుబాటు:** ప్రతి గ్రామంలోనూ జిపిఓలు (గ్రామ పంచాయతీ అధికారులు) ప్రజలకు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలియజేశారు.ఏ విధమైన ఆస్తి నష్టం కాని, ఇతర అత్యవసర సమస్యలు కాని తలెత్తితే, వెంటనే ఆ సమాచారాన్ని తాసిల్దార్ లేదా ఎంపీడీవోలకు తెలియపరచాలని కోరారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అన్ని గ్రామాల జిపిఓలకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లుగా తహశీల్దార్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రమాదాలను నివారించడానికి, ప్రజలు అధికార యంత్రాంగం ఇచ్చే సూచనలను పాటించాలని, సురక్షిత ప్రాంతాలలో ఉండాలని వారు కోరారు.

# భారీ వర్షాలపై అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ ఎం హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ బుధవారం రోజు కాన్ఫరెన్స్ తీసుకున్నారు.అందులోని అంశాలు:- 1)రాగల 3 రోజులు భారీ వర్షాలు ఉన్నందువలన ప్రతి గ్రామంలో ప్రజలు ఎవ్వరు కూడా అనవసరంగ బయట తిరగవద్దని, ప్రయాణాలు చేయవద్దని, శిదిలావస్థ ఇండ్లలో నివసించకూడదని తెలిపినారు. ఆలా నివసించిన వారిని గుర్తించి వేరే సురక్షిత ప్రదేశాలకు తరలించాలి. 2)మూసి పరివాహక ప్రాంతాలలో మూసి నదిలోనికి ఎవ్వరిని పోనివ్వొద్దు,పశువులని పోనివద్దు,మరియు చేపలు పట్టడానికి కూడా ఎవ్వరిని పోనివ్వొద్దు. 3)చెరువులు అలుగుల వద్దకి కూడా ఎవ్వరిని పోనివ్వకుండా చూడాలి. 4) సిబ్బంది అందరు కూడా తగు జాగ్రత్తలు తీసుకోని మీ విధులు నిర్వహించాలి. 5)కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫర్మర్స్ ముట్టుకోవద్దని పశువులను కూడా వర్షాలకు బయటకు వదలకుండా చూడగలరు. 6)మీ గ్రామం పంచాయతీ సెక్రటరీ గార్లకు చెప్పి గ్రామంలో టామ్ టామ్ వేపించి ప్రజలకి అవగాహనా కల్పించాలి. 7)చెరువుల వద్దకు,కాలువల వద్దకు ఎవ్వరిని పోనివ్వొద్దు. చాపలు పట్టకుండా చూడాలి. 8)ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ కప్పాలి. 9)మెడికల్ సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉండి అంటూ వ్యాధులు ప్రబల కుండా తగు చర్యలు తీసుకువాలి. 10)లో లేవల్ కాజ్ వేస్‌ఉన్న వద్ద ప్రవాహం ఎక్కువ ఉన్న ప్రదేశాలలో పోలీసు శాఖ, రెవిన్యూ,పంచాయతీ రాజ్ శాఖ టీం వర్క్ చేసి ప్రజలను కాజ్ వేస్ దాట కుండా బారికే డ్స్ అడ్డం పెట్టి సిబ్బందిని నియమించ వలెను. 11)వర్షాల వలన పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఉండవద్దు. జీపిఓలు, వీఆర్ఏలు పంచాయతీ సెక్రటరీలు అందరు కూడా మీ గ్రామాలలో తిరిగి ఎటువంటి అవంచనీయ సంఘటన జరుగ కుండా చూడగలరు.ప్రజలను అప్రమత్తం చేయగలరు.ఆర్ఐలు మీ పరిదిలోని గ్రామాలకు వెళ్లి పై విషయాలపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలి అని సూచించారు.

# ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ అప్రమత్త చర్య - వర్ష ముంపు నుంచి ప్రజలకు ఊరట!

**తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడిన పోలీసులు**

**జెసిపి సాయంతో నీటి ప్రవాహానికి మార్గం సృష్టించిన ఎస్ఐ కరుణాకర్**


**ప్రజల భద్రతకే ప్రాధాన్యత - "ప్రతి ప్రాణం మాకు విలువైనది" అని ఎస్ఐ సందేశం**

**వర్షం బీభత్సం మధ్య సేవా స్ఫూర్తి ప్రతిధ్వనించిన ఇనుగుర్తి పోలీసులు**

**స్థానికుల ప్రశంసలతో మార్మోగిన కరుణాకర్ తక్షణ స్పందన!**







**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 29:** ముంతా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వలన ఇనుగుర్తి గ్రామంలో ఎనిమిది ఇళ్లు నీటిలో మునిగిపోయాయి. ఒకవైపు భయం, మరోవైపు నిరాశలో ఉన్న ప్రజలకు ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ భరోసాగా మారారు. పరిస్థితి తీవ్రతను గమనించిన ఆయన తక్షణమే సహాయక చర్యలను ప్రారంభించి, నీటిమునిగిన ఇళ్ల వద్దకు చేరుకుని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.జెసిపి సాయంతో కాలువ తవ్వించి, నీటి ప్రవాహానికి మార్గం సృష్టించారు. ఆయన పర్యవేక్షణలో నీరు బయటకు పంపించడంతో గ్రామంలో పరిస్థితి కొంత స్థిరపడింది. వర్షం ఆగకపోయినా, పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజల ఇళ్ల వద్దకు చేరి సహాయాన్ని అందిస్తున్నారు.ఎస్ఐ కరుణాకర్ మాట్లాడుతూ "ఇంకా వర్షం కొనసాగే అవకాశం ఉంది. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. శిధిలమైన ఇళ్లలో ఉండకూడదు. అవసరం లేకుండా బయటకు రావద్దు. ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ప్రజల భద్రత మా మొదటి కర్తవ్యం," అని విజ్ఞప్తి చేశారు.

# మూడు ఎకరాల కలలు ముంచేసిన ముంతా తుఫాన్... లక్ష్మీపురం రైతు కిరణ్ గౌడ్ ఆవేదన!

**- ప్రభుత్వం రైతులపై స్పందించాలి!**

**ఇనుగుర్తి మండల కేంద్రంలోని లక్ష్మీపురం రైతు చిర్రగోని కిరణ్ గౌడ్‌కు ప్రకృతి పెద్ద దెబ్బ.**

**ముంతా తుఫాన్ తాకిడితో మూడు ఎకరాల పత్తి పంట పూర్తిగా నేలమట్టం.**

**"చేతుల్లో మట్టి మాత్రమే మిగిలింది.. హృదయంలో నొప్పే ఉంది" - రైతు ఆవేదన.**

**అప్పులపాలైన కిరణ్ గౌడ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో.**

**పంట నష్టపోయిన రైతులకు తక్షణ సాయం చేయాలని ప్రభుత్వం స్పందించాలంటూ గ్రామస్థుల విజ్ఞప్తి**




**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 29:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతు చిర్రగోని కిరణ్ గౌడ్ ఈ సారి మూడు ఎకరాల పత్తి పంటను శ్రమతో సాగు చేశారు. అయితే ముంతా తుఫాన్ కారణంగా కురిసిన కుండపోత వర్షాలు పంటను పూర్తిగా నాశనం చేశాయి."రోజూ ఉదయాన్నే పొలానికి వెళ్లి మొక్కలను చూసుకునేవాణ్ని ఇప్పుడు మిగిలింది మట్టి, నీరు మాత్రమే" అని కన్నీటి పర్యంతమై కిరణ్ గౌడ్ చెప్పారు. అప్పులు, ఆశలు, ఆవేదనలతో మిగిలిపోయిన ఈ రైతు కుటుంబంగ్రామస్థులు మాట్లాడుతూ, "ఈ పరిస్థితుల్లో రైతులు నిలబడటం చాలా కష్టం. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే సహాయం అందించాలి. ప్రభుత్వం రైతులపై దృష్టి పెట్టి స్పందించాలి" అని విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్న ఫార్మా కంపెనీలు

**● జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ ఎల్లంల శ్రీధర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఫార్మ కంపెనీల ద్వారా వచ్చే వ్యర్థాలను చెరువులలో, కుంటలలో,కాలువలలో, అడవులలో,పోయడం ద్వారా పోచంపల్లి మండలం,చౌటుప్పల్ మండలం,బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో,బీబీనగర్ మండలం, అలాగే యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లిలోను, ఫార్మా కంపెనీలు ఉన్నటువంటీ గ్రామాలలోని రైతులు వారి పంట పొలాలు ఈ ఫార్మా కంపెనీల కెమికల్స్ ద్వారా పంట పండకపోవడం,వారు తాగుదామన్నా తాగునీరు కూడా కలుషితంగాను, గాలి కలుషితం, భూమి కలుషితం,అవుతున్నదని ఈ ఫార్మా కంపెనీలు కాలుష్యానికి ప్రజలు తిరుగుబడుతున్న సందర్భంలో స్థానికంగా ఉన్న పోలీసుల బందోబస్తుతో అక్కడ ప్రజలను భయాందోళన గురి చేయడం కూడా జరుగుతున్నది. అక్కడక్కడ ఆరో ప్లాంట్స్ ఏర్పాటు చేయడం ఆ ఏర్పాటు చేసినటువంటి ఆర్వో ప్లాంట్స్ లోని నీళ్లు కూడా వాసనతో కూడుకొని వస్తున్న సందర్భంలో అక్కడి ప్రజలు ఆ నీరును కూడా తాగలేకపోతున్నారు.వారు గ్రామాలలో ఉండడమే కష్టంగా మారిపోయింది.ఈ కెమికల్ కంపెనీల ద్వారా ఆ గ్రామాలలోని ప్రజలు నూటికి 90 శాతం ప్రజలు హైదరాబాద్ లోనే నివసిస్తున్నారు తప్ప అక్కడ అనుగుణంగా ఉన్న భూములను వదులుకొని కూడా వారు హైదరాబాద్ కి వచ్చి చిన్న చిన్న కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.కానీ ఆ ఊర్లలో 70 ఏళ్లు పైబడిన వారే తప్ప యువత కనిపించకపోవడం గమనార్హం. ఇంకా చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే ఆ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆడపడుచులకు గాని పశుపక్షాదులకు సైతం కానీ ప్రెగ్నెన్సీ రావడం కూడా చాలా కష్టంగా మారిపోయింది.ఈ వాటర్ పొల్యూషన్ ద్వారా ఇంత దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అక్కడ స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, అధికారులు,పేద ప్రజలకు అండగా ఉండకపోవడం ఈ కంపెనీల వారికి బాసటగా నిలుస్తూ పేద ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారు తప్ప వారికి తగిన న్యాయం చేయలేకపోతున్నారు.మూసీనదీ పరివాహక ప్రాంతాల్లోని పంటలను కొనుగోలు చేయటానికి ముందుకు వస్తాలేరంటున్నారు.ఈ ప్రాంతాల్లోని ప్రజలకు పిల్లలను ఇవ్వటానికి కూడా ఇష్టపడటంలేదనీ, వచ్చే పది సంవత్సరాలలో ఈ ప్రాంతాల్లోని భూములలో పంటలు పండే అవకాశాలు లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు,ఎమ్మెల్యేలు,ఎంపీలు ఈ ఫార్మా కంపెనీలపైన తగిన చర్యలు తీసుకొని ఆ కంపెనీలను ఇక్కడ నుండి తీసివేస్తే బాగుంటుందని పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని యాదాద్రి భువనగిరి జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ ఎల్లంల శ్రీధర్ రెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# పెద్ద ముప్పారం పాలేరు వాగు వద్ద బర్కేడ్ల ఏర్పాటు



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 29:** దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామ సమీపంలోని పాలేరు వాగులో వరద నీటి స్థాయి వేగంగా పెరుగుతుంది వాగు ఉధృతి పెరగడంతో ప్రజల భద్రత దృష్ట్యా దంతాలపల్లి పోలీసులు బరికేడ్లు ఏర్పాటు చేశారు వాగు తీర ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమంతంగా ఉండాలని అవసరం లేకుండా వాగు దాటే ప్రయత్నం చేయొద్దని పోలీస్ అధికారులు హెచ్చరించారు

# వలిగొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఎస్ఐ యుగేందర్ గౌడ్

**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 29:** రాష్ట్రంలో తుఫాను కారణంగా, ఎడతెరిపి లేని వర్షాలు పడుతుండటంతో వాగులు వంపులు, చెరువులు అలుగు పోస్తుండడంతో, దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని, అలాగే కరెంటు స్తంభాలు, పట్టుకోకుండా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రాకుండా ఉండాలని, లేకుంటే 100కు డయల్ చేసి, సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖ రెవెన్యూ డిపార్ట్మెంట్, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# నిరు పేదలకు అండ బీర్ల ఫౌండేషన్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మోతిరాం తండా గ్రామ పంచాయతీలో ఇటీవల అనారోగ్యంతో మాలోత్ హాసిలి మరణించారు.ఆ కుటుంబాన్ని స్థానిక నాయకులు పరామర్శించి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య సహకారంతో 50కిలోల బియ్యం బ్యాగ్ సహాయంగా అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ శ్రీను, ఆలేరు నియోజకవర్గ ఎస్టీ సెల్ కన్వీనర్ దారావత్ సురేష్ నాయక్,ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,బీఎల్ఓ బానోత్ తిరుపతి నాయక్, నాయకులు బానోత్ జయందర్ నాయక్,బానోత్ రవీందర్ నాయక్,జితేందర్ నాయక్, బానోత్ మహేష్ నాయక్,మాలోత్ రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**- బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 29:** అధిక వర్షాలవల్ల నష్టపోయిన పత్తి రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని తీగపూర్ గ్రామంలో అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న పత్తి పంటను పరిశీలించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాల వల్ల పత్తి పంటలు యాభై శాతం దెబ్బ తిన్న కూడ ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడ పంటలను పరామర్శించలేదు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పత్తి రైతులను ఆదుకొని ఎకరానికి 50 వేల రూపాయలను నష్ట పరిహారం అందించాలని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పసల్ బీమా యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంటేషన్ చేసినుంటే రైతులకు మేలు జరిగేది అని అన్నారు.ఇకనైనా అధికార పార్టీ నాయకులు,అధికారులు కళ్ళు తెరిచి గ్రామాల్లో పర్యటించి రైతులకు భరోసా కల్పించవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.




# గురువారం నాటి గ్రీవెన్స్ రద్దు-పాఠశాలలకు సెలవు

**- ప్రభుత్వ,స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి గురువారం ప్రజల సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ కార్యక్రమంను రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడొక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లాలోని ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున,ప్రజలు కలెక్టరేట్‌కు వచ్చి ఇబ్బందు లు పడవద్దనే ఉద్దేశంతో ఈ గ్రీవెన్స్‌ను రద్దు చేయడం జరిగిం దని, తదుపరి వచ్చే గురువారం గ్రీవెన్స్ యధాతధంగా ఉంటు ందని అన్నారు.భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం గురువారం తేదీ:30/10/2025 ప్రభుత్వ,స్థానిక సంస్థల ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించనైనది.

# వర్షానికి రోడ్డుపై కూలిన చెట్టు రాకపోకలు బంధు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం కఖప్రాయపల్లి గ్రామంలోని శుభం ఫంక్షన్ హాల్ దగ్గర మోత్కూర్-రాయిగిరి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు.ఈ చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిరుమర్తి



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 29:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ లో గల వినాయకరావు నగర్ ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరిస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హైదరాబాద్ మెట్రో రైల్లో ప్రయాణం చేశారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ పరిస్థితులు ఉన్నందున ఆయన మెట్రో రైలులో ప్రయాణం చేస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో తుఫాన్ ప్రభావం కొనసాగుతున్న నేపధ్యంలో ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, అత్యవసరం అయితేనే బయటకు రావాలనీ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ఆయన సూచించారు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు మాది రైతు సమన్వ య సమితి మండల అధ్యక్షులు బొక్క. మాధవరెడ్డిరామన్నపేట పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి తదితరులు పాల్గొన్నారు

# మండల ప్రజలు అప్రబత్తంగా ఉండాలి: డి నాగరాజు ఎస్సై రామన్నపేట




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 29:** మెంథా తుపాన్ తీవ్రత ద్రుష్ట అప్రమత్తంగా ఉండండిఉర్లలోని చెరువులు, కుంటలు నిండుకుండల ఉన్నాయి కనుక జాగ్రతగా ఉండండి. వాగులు దాటి ప్రయాణం చేయవద్దు. రోడ్ల పై ప్రయాణించే సమయం లో ప్రత్యేక జాగ్రతలు పాటించండి.లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యవసర పరస్థితి తప్ప బయటకు రాకండి.కరెంటు స్థంబాలు, వైర్లు ముట్టుకోవద్దు, పశువులను కూడా వర్షాలకు బయటకు వదలకుండా చూడగలరు.చిన్నారులు, వృద్దులు, మహిళలు, బయటకు రావద్దు.మూసి పరివాహక ప్రాంతాలలో మూసి నది లోనికి పశువులని గాని మరియు చేపలు పట్టడానికి గాని ఎవ్వ రు వెళ్ళవద్దు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడువ కుండా టార్పాలిన్ కప్పాలి..అత్యవసర పరిస్థితిలో వెంటనే పోలీసులను డయల్ 100 లేదా 112 ద్వార గాని రామన్నపేట పోలీస్ స్టేషన్ 8712662809 గాని సంప్రదించాలని తెలిపినారు

# మొంథా తుఫాన్ కారణంగా జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- **తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**
- **బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,అక్టోబరు 29:** మొంథా తుఫాను కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజికవేత్త బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ స్తంభాలను,విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లను తాకకుండా ఉండాలని,మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను చూసుకుని నడవలని,ఉధృతంగా ప్రవహించే చెరువులు,వాగుల వద్దకు వెళ్లకుండా ఉండాలని, వ్యవసాయ,తదితర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్త ఉండాలని,పాత గోడలు,పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని అన్నారు. సహాయక చర్యలు చేపట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని కోరారు.అలాగే అకాల వర్షం తోటి వరి,పత్తి అధికంగా నష్టం అవుతుంది.కావున ప్రభుత్వం రైతులను తక్షణమే ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞాపన చేస్తున్నామని తెలిపారు.

# మొంథా తుఫాన్ కారణంగా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలి

- **తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,అక్టోబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ తుఫాన్ వర్షం కారణంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. వృత్తిపరంగా వార్త సేకరణలో భాగంగా బైక్ లపై,కార్ల ప్రయాణం చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనుకోకుండా ఏదైనా జరిగితే కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు. జర్నలిస్టులు తుఫాన్ తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించి వార్తలు అందించే విధంగా ఉండాలని కోరారు.విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు జరిగితే ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మిస్సింగ్ కేస్ నమోదు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 29:** సిరిపురం గ్రామానికి చెందినా శివరాత్రి శిరీష భర్త అయిన శివరాత్రి తేజ తండ్రి రాములు, వయస్సు: 29 సంవత్సరాలు కులం వడ్డెర కూలీ పని అను అతను తన భార్య అయిన పిర్యాది ని వేదింపులకు గురి చేయగా ఇట్టి విషయంను కుటుంబ సభ్యుల కు కుల పెద్ద మనుషులకు చెప్పడం తో వారు మందలించగా అట్టి విషయం మనుసులో పెట్టుకొని తేది 25.10.2025 రోజు ఉదయం 05.30 గంటలకు ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లి పోయినాడు అని తన గురించి బందువుల దగ్గర చుట్టుపక్కల వెతికినా కూడా జాడ తెలియరాలేదని పిర్యాదు రాగ కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము రామన్నపేట ఎస్సై డి నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు

# సమాజాన్ని ఆలోచింపజేసే శక్తి కార్టూన్‌కి ఉంటుంది

- **యువ కళాకారులకు బ్నిం స్ఫూర్తిదాయకం**
- **ప్రఖ్యాత కార్టూనిస్ట్ బ్నిం జన్మదిన వేడుకలు**
- **రవీంద్రభారతిలో ఘనంగా సన్మానం**
- **ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు, మీరా సంగీత మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)అక్టోబర్29:** సమాజాన్ని ఆలోచింపజేసే శక్తి కార్టూన్‌కి ఉంటుంది అని ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు,మీరా సంగీత మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు అన్నారు.తెలుగు కార్టూన్ ప్రపంచానికి తనదైన శైలిని పరిచయం చేసిన ప్రఖ్యాత కార్టూనిస్ట్, రచయిత బ్నిం జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకకు సాహితీ ప్రముఖులు, సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.బ్నిం కి అభినందనలు తెలియజేయడానికి పలువురు ప్రముఖులు వేదికను పంచుకున్నారు.ఈ సందర్భంగా పింగళి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ…బ్నిం గీసిన ప్రతి కార్టూన్ ఒక సామాజిక అంశాన్ని సున్నితంగా స్పృశించింది అని అన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు.కేవలం కార్టూనిస్ట్‌గానే కాకుండా, రచయితగా, అక్షరశిల్పిగా ఆయన సేవలు అపారం అని కొనియాడారు.నేటి డిజిటల్ యుగంలోనూ కార్టూన్‌ల ప్రాధాన్యతను బ్నిం నిలబెట్టారని, యువ కళాకారులకు ఆయన స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న బ్నిం సభికులకు కృతజ్ఞతలు తెలుపుతూ, కార్టూన్ ద్వారా సమాజానికి సేవ చేయడం ఒక అదృష్టమని పేర్కొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీకి తప్పిన వరద ముప్పు

**- ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాలతో వరద నీటి మళ్లింపు**


**- వరద బారిన పడకుండా ముందస్తుగా చర్యలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ గుట్టల నుండి భారీగా వరద నీరు వస్తోంది.ఆ వరద లక్కారం చెరువుకు చేరుకుంటుంది. అక్కడినుండి చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ఊర చెరువుకు ఈ వరద తాకిడి మొదలైంది.ఊర చెరువుకి వరద పోటెత్తినట్లయితే మున్సిపాలిటీలోని సగం వరకు కాలనీలో నీటమునిగే ప్రమాదం పొంచి ఉందనే ప్రమాదాన్ని ముందే పసిగట్టిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరద నీటిని మళ్ళించాలని ఓవైపు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూనే తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు.బుధవారం రోజు లక్కారం వద్ద వచ్చే వరద నీటిని మళ్లించడానికి వీలుగా ఉన్న కాలువను యంత్రాలతో క్లియర్ చేయించి వరద నీటిని చిన్న మూసి నది వైపు మళ్లించారు ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది.దీంతో వరద నీటి ప్రభావం ఉర చెరువుపై పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో మున్సిపాలిటీలోని కాలనీలు వరద ప్రభావానికి చిక్కుకోకుండా చెక్ పెట్టినట్లయింది.చౌటుప్పల్ మున్సిపాలిటీని వరద బారిన పడకుండా ఉండేలా ఎమ్మెల్యే ముందస్తుగా చేపట్టిన చర్యలకు మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మొంథా తుఫాన్ దాటికి రైతులకు కన్నీరు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎ)మండలం పుల్లాయిగూడెం గ్రామం లో మొంథా తుఫాన్ కారణంగా అకస్మాత్తుగా వచ్చిన వరద తాకిడికి తండ రమేష్ తండ్రి రామచంద్రయ్య 5 ట్రాక్టర్ల వడ్లు, బత్తిని నరసయ్య తండ్రి బుచ్చయ్యవి 4 ట్రాక్టర్ల వడ్లు, ఉడుతల స్వామి తండ్రి రామయ్య 2 ట్రాక్టర్ల వడ్లు ఎన్నడూ చూడనంత వరద అకస్మాత్తుగా పెరిగిన వరద తాకిడికి పక్కన ఉన్న రోడ్ డ్యామ్ లో నీరు పట్టక రైతులా వడ్ల కుప్పల మీదగా వెళ్లినాయి.వడ్లు మొత్తం వరదలో కొట్టుకు పోవడంతో రైతులు ఆరు కాలం కష్టపడి లక్షల పెట్టుబడులు పెట్టి వరి పంట కోసి కళ్ళములో పోసిన తర్వాత ఇలా తుఫాను వరద తాకిడికి కొట్టుకుపోవడంతో రైతుల కుటుంబంలు చాలా బాధను వ్యక్తం చేశారు. ఆత్మకూరు (ఎం)అగ్రికల్చర్ అధికారి విస్తరణ అధికారి పూజ, క్రాంతిలు పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఈరైతుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం తరపున వారికి నష్ట పరిహారం చెల్లింపు జరిగే విధంగా ఆదుకోవాలని పుల్లాయగూడెం గ్రామ ప్రజలు అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# జిల్లాలోని పారిశ్రామిక వ్యర్థ కాలుష్యం గురించి జిల్లా మానవ హక్కుల సంఘం సమావేశం....







**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా మానవ హక్కుల సంఘం సమావేశంలో జిల్లా మానవ హక్కుల సంఘం చైర్మన్ యెల్లంల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఫార్మా కంపెనీల ద్వారా వచ్చే వ్యర్థాలను చెరువులు, కుంటలు, కాలువల్లో, అడవుల్లో పారబోయడం వల్ల పోచంపల్లి, చౌటుప్పల్, బొమ్మలరామారం మండలంలోని రంగాపురం గ్రామంలో, బీబీనగర్ మండలం, అలాగే వంగపల్లి తదితర గ్రామాల్లో ఉన్న రైతులు వారి పంటపొలాలు ఈ కెమికల్స్ ద్వారా పంట పండక పోవడం, వారు తాగుదామన్నప్పటికీ త్రాగునీరు కూడా కలుషితంగా అవడం, గాలి కలుషితం, భూమి కలుషితం వారికి ఈ కంపెనీలు ఈ ప్రజలు తిరగబడుతున్న సందర్భంలో స్థానికంగా ఉన్న పోలీసుల బందోబస్తుతో అక్కడి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం కూడా జరుగుతూ ఉన్నది. అక్కడక్కడ ఆర్వో ఏర్పాటు చేయడం, ఆ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు కూడా ఆ నీళ్ళు కూడా వాసనతో కూడుకుని వస్తున్న సందర్భంలో అక్కడి ప్రజలు ఆ నీటిని కూడా తాగలేకపోతున్నారు. వారు గ్రామాల్లో ఉండటమే కష్టంగా మారిపోయింది. ఈ కెమికల్ కంపెనీల ద్వారా ఆ గ్రామాల్లో ప్రజలు నేటికి 90% ప్రజలు హైదరాబాదు నగరంలోనే నివసిస్తున్నారు తప్ప, అక్కడ అనుగుణంగా ఉన్నా భూములను వదులుకొని కూడా వారు హైదరాబాదుకు వచ్చి చిన్న చిన్న కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ ఆ ఊర్లలో 70 ఏళ్ళ పైబడిన వారు తప్ప యువత కనిపించకపోవడం గమనార్హం.ఇంకా చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే ఆ ప్రాంతంలో ఉన్న ఆడపడుచులకు, పశు పక్ష్యాదులకు సైతం ప్రెగ్నెన్సీ రావడం కూడా చాలా కష్టంగా మారిపోయిందని, ఈ నీటి కాలుష్యం ద్వారా ఇంత దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అక్కడ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, అధికారులు పేద ప్రజలకు అండగా ఉండకపోగా ఆ కంపెనీల వారికి బాసటగా నిలుస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు తప్ప, వారికి తగిన న్యాయం చేయలేక పోతున్నారని, ఈ మూసీ పరివాహక ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాల వల్ల వ్యవసాయ భూములు పాడుబడి పోయాయని, పంటలు కూడా పండతం లేదని, ఈ ప్రాంతాల్లో పండిన పంటలను కూడా ఎవరూ కొనడానికి ముందుకు రావడం లేదని, ఈ ప్రాంతాల్లోని అబ్బాయిలకు పిల్లలను ఇవ్వడానికి కూడా వెనుకాడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఆ కంపెనీల పైన తగిన చర్యలు తీసుకొని ఆ కంపెనీలను ఇక్కడి నుండి తీసివేస్తే బాగుంటుందని, పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడొద్దని జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ యెల్లంల శ్రీధర్ రెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా వైస్-ప్రసిడెంట్ మన్నె పద్మారెడ్డి, జాతీయ మానవ హక్కుల కమిటీ రామన్నపేట మండల చైర్మన్ దాసరి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి సేవాదళ్ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 29:** సోమాజిగూడ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటా తిరిగి చేయి గుర్తుపైన ఓటు వేయాలని ప్రచారం. కాంగ్రెస్ పార్టీ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి దోహద పడుతుంది అని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంలో గెలుపు కొరకు సేవాదళ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశంతో మరియు జూబ్లీహిల్స్ అసెంబ్లీ కోఆర్డినేటర్స్ సురేందర్ సారధ్యంలో ప్రచార కార్యక్రమాన్ని అభ్యర్థి గెలుపు కొరకు ప్రచారంలో పాల్గొన్నారు. జై కాంగ్రెస్ ప్రోగ్రాంలో పాల్గొన్న పాల్గొన్నవారు సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ సేవ దళ్ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, డివిజన్ కో ఇంచార్జ్ శకుంతల రెడ్డి, సేవదళ్ ఆర్గనైజర్ ప్రమీల, ప్రకాష్,ఉపేందర్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే ముందున్న లక్ష్యం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- జూబ్లీహిల్స్‌లో భారీ వర్షంలో సైతం ఎన్నికల ప్రచారం..
- కాంగ్రెస్ గెలుపు ఖాయం అంటున్న ఎమ్మెల్యే





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 29:** కాంగ్రెస్ పార్టీ పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిలిచింది.. గెలుపు దిశగా ముందడుగు వేస్తుంది.. కాంగ్రెస్ గెలుపు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కొత్త మలుపు.. అంటున్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. రాజధాని నగరంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఒకవైపు భారీ వర్షాలు తుఫాన్ ను లెక్క చేయకుండా ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలలో కాంగ్రెస్ తనదైన ముద్ర వేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లను కలిసి వారి సమస్యలను విన్నారు. పండ్ల అమ్మకం దారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇలా అన్ని వర్గాలను కలుస్తూ, వారి సమస్యలను వింటూ ప్రచారంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించడం విశేషం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా బూత్ నెంబర్ 246లో ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి కాంగ్రెస్కు భారీ స్పందన ఉందని, కాంగ్రెస్ విజయం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మొగిలిగిద్ద జడ్పీహెచ్‌కు రూ.10 కోట్లు

- షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” కృషి
- ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 29:** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం లోని ఎంతో చారిత్రాత్మకమైన మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా నిధులకు సంబంధించిన జీఓ జారీ చేశారు. పాఠశాల కొత్త భవన సముదాయం నిర్మాణానికి ఈ నిధులు కేటాయించారు. గత జనవరి 31న మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ రెడ్డి గ్రామానికి విచ్చేసి స్వయంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసింది. బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, ఆచార్య హరగోపాల్, కీర్తిశేషులు మాజీ మంత్రి శ్రీనివాసరావు మాజీ గవర్నర్ సత్యనారాయణరెడ్డి లాంటివారు ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కావడం విశేషం. గ్రామస్తుల గ్రామ పెద్దల అభీష్టం మేరకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో కృషితో పాఠశాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేశారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా వార్తా ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

# షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని పౌల్ట్రీ రైతుల ఆస్తి పన్ను బకాయిల రద్దు పట్ల హర్షం

- తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట నాయకులు పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించిన పౌల్ట్రీ రైతులు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 29:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో గల పౌల్ట్రీ రైతులకు విధించిన ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో ను తీసుకురావటం పై షాద్ నగర్ పౌల్ట్రీ రైతులు తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట నాయకులు పాతూరి వెంకటరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలుసుకుని శాలువా ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట నాయకులు పాతూరి వెంకటరావు మాట్లాడుతూ... 80 వ దశకంలో సుమారు 200 కుటుంబాలు అప్పటి చటాన్ పల్లి గ్రామ పంచాయతీలో పౌల్ట్రీ ఫారాలను నెలకొల్పుకుని జీవనం సాగిస్తూ వస్తున్నారని, అప్పట్లో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో కోడా పౌల్ట్రీ లకు ఆస్తి పన్ను మినహాయింపు ఉండేది అని అన్నారు. అప్పటి కాంగ్రెస్ కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం షాద్ నగర్ ను మున్సిపాలిటీ గా మార్చి చటాన్ పల్లి గ్రామాన్ని మున్సిపాలిటీ లో విలీనం చేయటం జరిగింది అని , అప్పటి నుండి మున్సిపల్ అధికారులు ఎవరితో సంప్రదించ కుండా ఇష్టానుసారం గా ఆస్తి పన్ను కట్టాలని రైతులపై ఆస్తి విధిస్తూ, కట్టాలని వత్తిడి చేస్తూ వచ్చారు అన్నారు.. దీనిపై పౌల్ట్రీ రైతుల తరుపున ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న మంత్రులను కలసి విన్నవించటం, తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, కేటీఆర్, ఈటెల రాజేందర్ మరియు ఎంపీ రంజిత్ రెడ్డి లను అనేక మార్లు కలవటం రైతుల బాధలు చెప్పటం, ఇలా నిరంతరం పోరాడటం వల్ల అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 2021 లో రాష్ట్ర వ్యాప్తంగా పౌల్ట్రీ లకు సంబంధించిన అన్ని రకాల పన్ను లు రద్దు చేస్తూ జీవో ను విడుదల చేయటం జరిగిందని అన్నారు. కానీ ఆనాటి మున్సిపల్ అధికారులు కావాలని బకాయిల పేరుతో రైతుల పై కోర్టు లో కేసులు వేసి రైతులను ఇబ్బందులకు గురి చేయటం జరిగిందని , దీనిపై కోర్టులో పోరాడుతూ, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న రాష్ట్ర పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాందీ సహకారంతో, ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి లను కలవడం వారి కృషితో, స్తానిక ఎమ్మెల్యే శంకరయ్య సహకారంతో రైతుల సమస్యను మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి, రైతులపై ఉన్న ఆస్తి పన్ను బకాయిలను రద్దు చేస్తూ జీవో తీసుకురావడం ఆనందదాయకం అన్నారు. రైతులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వేంనరేందర్ రెడ్డి కి, అన్ని రకాలుగా మాకు అండదండలు అందిస్తూ, మా వెన్నటి ఉన్న అరెకపూడి గాంధీ కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు స్తానిక ఎంఎల్ఏ శంకరయ్యకు పౌల్ట్రీ రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు గుదే వసంతరావు, మక్కాపాటి మల్లేశ్వర రావు, కొర్రపాటి శ్రీనివాస రావు, మలినేని సాంబశివ రావు, కొడాలి సురేష్, మలినేని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ

- మిర్యాలగూడ పట్టణ డి.ఎస్.పి శ్రీ రాజశేఖర రాజు
- రక్తదానం మనిషి చేయగల అత్యుత్తమ సేవ









**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 29:** పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ డి.ఎస్.పి శ్రీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో . మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి నందు బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పలు మండలా ఎస్సైలు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, రక్తదానం చేయడం అత్యంత మాతరమైన సేవ. ఒక యూనిట్ రక్తంతో ముగ్గురు ప్రాణాలను రక్షించగలమననే సత్యాన్ని మనందరం గుర్తుంచుకోవాలి. పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవ సందర్భంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడమే కాకుండా అమరవీరుల త్యాగాలను స్మరించడమన్నది కూడా మన బాధ్యత అని అన్నారు . అలాగే పోలీసు సిబ్బందితో ప్రజలు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలందరూ తరచూ రక్తదానం చేయాలని అదే మనిషి చేయగల అత్యుత్తమ సేవలలో ఒకటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ ఎస్ఐలతో పాటు రూరల్ సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొని రక్తదానం చేయడం జరిగినది.

# చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం

- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి...

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 29:** విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ మరియు బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు. ఈ రోజు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది..వేంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# అకాల వర్షానికి ఆగమైన రైతన్న

- వర్షం నీటిలో మునిగిన వడ్ల కుప్పలు





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 29:** రామన్నపేట మండల వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు ఆగమైనారువాన దేవుడా ఇక చాలును మా రైతులకు ప్రతాపం అని వేడుకుంటున్నారు సూరారం గ్రామంలో దోమల పెద్ద ముత్తయ్య దాసరి సతీష్చిట్టబోయిన అంజయ్య ఇతర రైతుల వడ్ల రాశులు మునిగినాయి మండల వ్యాప్తంగా రైతులు వారి వడ్ల రాశులు మొలకెత్తడంతోదిక్కుతోచని స్థితిలో ఉన్నారు

# కేసీఆర్ సార్ చేసిన అభివృద్ధితో సునీతమ్మనే గెలుస్తుంది

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం

పాల్గొన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 29:** జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి గెల్పిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ ఇంట్టింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించిన, విక్రయించినట్లు తెలిసిన చట్టపరంగా కఠినమైన చర్యలు: సిడిపిఓ రేఖల మమత

- లింగ వివక్షత చూపకూడదు

**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 29:** మిర్యాలగూడ(యూ) ప్రాజెక్ట్ పరిధిలోని ,గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని మొదట పాప పుట్టి, రెండవసారి గర్భిణీ గా ఉన్న లబ్ధిదారురాలు ఇంటికి సీడీపీఓ మమత వెళ్లి గృహ సందర్శన చేయడం జరిగింది. ఈ గృహ సందర్శనలో భాగంగా సీడీపీఓ మేడమ్ మాట్లాడుతూ.. ఆ గర్భిణీ స్త్రీ కి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బ్లడ్ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు.అదేవిధంగా బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలని వివరించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో అనేక రకాల శిశు విక్రయాలు జరుగుతున్నాయని, అది తీవ్రమైన నేరమని, ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించినా, విక్రయించినట్లు తెలిసినా చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని.. ఈ సందర్భంగా వివరించడం జరిగింది. అదేవిధంగా పుట్టేవారు పాపైనా, బాబు అయినా సమానంగా చూడాలని.. లింగ వివక్షత చూపకూడదని వివరించడం జరిగింది. అదేవిధంగా ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.సెక్టార్ సూపర్వైజర్ : నజీమా బేగం మొహ్మద్.బ్లాక్ కో ఆర్డినేటర్:కవిత.అంగన్వాడీ టీచర్: అరుణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి వెళ్ళిన గోపన్న చేసిన అభివృద్దే కనిపిస్తుంది

**షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్**

**రహమత్ నగర్ డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి ఇంటి ప్రచారం**

**పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 29:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎక్కడికెళ్లిన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధే కనిపిస్తుందని షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఈ రోజు స్థానిక మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్ళి కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత ని గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో మాగంటి సునీత గారు భారీ మెజారిటీతో గెలుపొందుతారని అన్నారు.

## రక్త ధాతలుగా... రక్షక భటులు

**పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో రక్తదానం**






**తొలి అక్షరం/నల్గొండ జిల్లా అక్టోబర్ 29:** ఖాకీ గుండెల మాటున కరకు ధనమే కాదు.. సామాజిక శ్రేయస్సుకు పాటుపడే గుణం ఉందంటూ చాటారు మిర్యాలగూడ పోలీసులు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా డిఎస్పీకే రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజారక్షణలో నిరంతరం పనిచేసే పోలీసులు విధి నిర్వహణతో పాటు రక్తదానం చేసి, మరికొందరికి ప్రాణదాతలుగా మారటానికి సిద్ధమయ్యారు. వారి స్ఫూర్తి కి తాము కూడా సై అంటూ యువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు సిబ్బంది పలువురు ఉత్సాహంగా రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎందరో పోలీస్ అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని, ఉద్యోగ బాధ్యతలు వారు చూపిన స్ఫూర్తితో ప్రతి పోలీస్ అంకితభావంతో పని చేయాలన్నారు. విధి నిర్వహణతో పాటు సామాజిక సేవ కు కూడా ముందుకు వచ్చిన పోలీసులను, యువకులను అభినందించారు. రక్తదానం చేయటం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమని అన్నారు. రక్తదానంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి,యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వన్ టౌన్,టూ టౌన్ సిఐలు నాగభూషణరావు, జెట్టి సోమ నరసయ్య, ఎస్సైలు ఏ సైదిరెడ్డి, బి రాంబాబు, ఎం లక్ష్మయ్య, కృష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెగిన చెరువు కట్ట రహదారి బంద్ రాజుల కొత్తపల్లి ఎమ్మెల్యే డా. మురళి నాయక్‌పై ప్రజాగ్రహం!



**● 2024 సెప్టెంబర్ నాటి కట్ట 'ఒక పిడికెడు మట్టి' కూడా లేదు! ● రాజుల కొత్తపల్లి - తార సింగ్ బావి మార్గంలో వరద ఉధృతి ● ముదిరాజ్ రైతుల దైన్యం: వృథాగా పోతున్న చెరువు నీరు - 'ఎలా బతకాలి?' గుసగుసలు. ● ఎమర్జెన్సీ సేవలకూ అడ్డుకట్ట: ఆసుపత్రికి వెళ్లలేని దుస్థితి - ప్రాణాల మీదకు తెస్తున్న మార్గం.**

**● తక్షణ జోక్యం డిమాండ్: డా. మురళి నాయక్ వైఫల్యంపై నిప్పులు చెరుగుతున్న గ్రామ పెద్దలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 30:** మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామం ఇప్పుడు కష్టాల కడలిలో కూరుకుపోయింది. ఇటీవల సంభవించిన 'మొంథా' తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు, ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యను మరింత తీవ్రతరం చేశాయి. ఈ దుస్థితికి కారణమైన స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ మురళి నాయక్ వైఖరిపై గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**ఏడాది నిర్లక్ష్యం - నేడు విపత్తు:**గత సంవత్సరం, 2024 సెప్టెంబర్ 8వ తారీకు రాత్రికి రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా రాజుల కొత్తపల్లి కట్ట చెరువు తెగిపోయిన సంగతి తెలిసిందే. విచారకరమైన విషయం ఏమిటంటే, ఆనాటి నుంచి ఈనాటి వరకు తెగిన కట్టకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోగా, కనీసం ఒక పిడికెడు మట్టిని కూడా పోసి పూడ్చే ప్రయత్నం చేయలేదు. ప్రస్తుతం తుఫాను వర్షాలతో నీటి ప్రవాహం పెరిగి, ఆ తెగిన చోటు నుంచి అమూల్యమైన నీరంతా వృథాగా రావిరాల చెరువుకు పరుగెడుతోంది.**మృత్యువు మా పాలిట వంతెన:** తెగిన కట్ట నుంచి వచ్చే వరద ఉధృతితో, రాజుల కొత్తపల్లి నుంచి తార సింగ్ బావికి వెళ్లే దారి మధ్యలో ఉన్న బ్రిడ్జి పూర్తిగా నీటమునిగి, ప్రమాదకరంగా మారింది. ఈ మార్గం పూర్తిగా మూసుకుపోవడంతో, ఇది కేవలం రాకపోకలకు అడ్డంకిగా కాక, అత్యవసర సమయాల్లో ప్రాణాలు తీసే లి'మృత్యుదారి'లిగా మారిందని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సీతారాంపురం నుంచి రాజుల కొత్తపల్లికి వెళ్లడానికి కూడా మార్గం లేకుండా పోయింది.**ముదిరాజ్ రైతుల, యువత దైన్యం:** చెరువుపై ఆధారపడి జీవనం సాగించే ముదిరాజ్ రైతులు, యువకులు, గ్రామ పెద్దలు గుమిగూడి తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు. వృథాగా పోతున్న నీరు చూసి, "పంటలకు ఎలా నీరు పడుతుంది? ఇలా వర్షం కురిస్తే మన పరిస్థితి ఏంటి? ఎలా బతకాలి?" అంటూ గ్రామమంతా గుసగుసలు వినబడుతున్నాయి. అత్యవసర వైద్య సాయం కోసం గర్భిణీలు, వృద్ధులను తీసుకెళ్లలేని దుస్థితిలో తమకు దిక్కెవరంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి, తెగిపోయిన చెరువు కట్టను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి, రాకపోకలను పునరుద్ధరించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌ను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

**"తక్షణమే మా చెరువు కట్ట మరమ్మతులు చేయాలి! లేకపోతే మేం వ్యవసాయం చేయలేము. మా భవిష్యత్తు మా కళ్ల ముందు కనబడుటలేదు" అని ఆవేదనతో చెబుతున్నాడు రైతు.**



టీఆర్ఎస్ రాజులు కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు

చెరువు నీళ్లు వృథాగా పారిపోతున్నా అధికారుల స్థానిక ఎమ్మెల్యే ఎవరి నిర్లక్ష్యం మాత్రం అలాగే కొనసాగుతోందని ఆయన వేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండి పోతున్నాయనీ, కుటుంబాల జీవితం సైతం ఆగమవుతోందనీ బాధతో అన్నారు. బిఆర్ఎస్ రాజుల కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మధుకర్

**చాలా రోజులుగా అధికారులు, ఇంజనీరింగ్ శాఖలతో కలుస్తున్నానని తెలిపారు.**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకులు అనిల్ కుమార్

ఆ కట్ట పనికి ఒక్క కోటి 47లక్షలు సాంక్షన్ అయినప్పటికీ, కేవలం 99 లక్షలకే టెండర్లు పిలిచారని అన్నారు. పలు సార్లు అధికారులు వచ్చి పరిశీలించినప్పటికీ, పనులు ప్రారంభం కాలేదన్నారు. రెండు కోట్లయినా ఈ పని పూర్తయ్యే పరిస్థితి లేదని నిపుణులే సూచించారని వివరించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మురళీ నాయక్ ఇప్పటివరకు ఎలాంటి శ్రద్ధ చూపలేదనిఅన్నారుతెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకులు అనిల్‌కుమార్

# తెరపై తేజోమయం! నటి స్వేతా వర్మ 'శతాబ్దపు' కళా ప్రస్థానం



**కథల కాంతి నుంచి క్యారెక్టర్లలో జీవం పోసిన అరుదైన ప్రయాణం!**

**పోరా పోవే నుంచి ఆపరేషన్ వాలెంటైన్ దాకా: పదేళ్ల అచంచల ప్రయాణం!**

**వైవిధ్యంలో శిఖరం: గాంగ్ ఆఫ్ గబ్బర్ సింగ్ నుంచి గుడ్ లక్ సాఖీ వరకు ప్రతిభాతోరణం!**

**ఓటీటీలో సంచలనం, బిగ్ బాస్‌లో సహజత్వం: స్వేతా వర్మ బహుముఖ ప్రజ్ఞ!**

**భావోద్వేగానికి ప్రతిరూపం: నటనలో ఆత్మస్పర్శ, సౌమ్యతే ఆమె అందాల త్రివేణి!**

**కొత్త దిశగా అడుగులు: 'విక్రమార్క విజయకేళి', 'సులోచన సమయం ఆసన్నం' పై భారీ అంచనాలు!**

**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 30:** తెరపై ఆమె కనిపిస్తే, పాత్రలలో నిజమైన మనిషి కనిపిస్తాడు. కెమెరా ముందు నటనకు, ఆత్మలోంచే నటించడానికి ఉన్న తేడాను తెలుగు ప్రేక్షకులకు రుచి చూపించిన నటి స్వేతా వర్మ. సరిగ్గా పది సంవత్సరాల క్రితం, 2014లో 'పో రా పో వే' చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన స్వేతా వర్మ, ఈ దశాబ్దకాలంలో 'ఆపరేషన్ వాలెంటైన్' లాంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల వరకు తన కళా నిబద్ధతను సడలనివ్వలేదు. ఆమె ప్రయాణం ఒక కాంతి, ఒక స్ఫూర్తి!**వైవిధ్యానికి నిలువెత్తు రూపం:** స్వేతా వర్మ అంటే కేవలం ఒక ముఖం కాదు, ఒకే హృదయంలో అనేక భావాలను ప్రదర్శించగల ప్రత్యేకత ఆమె సొంతం. 'గాంగ్ ఆఫ్ గబ్బర్ సింగ్' (2015)లో సరసతతో కూడిన పాత్ర, 'వశం' (2017)లో గాఢమైన నటన, ఆపై 'మిఠాయి' (2019)లో నవ్యతను చూపించారు. 2022లో వచ్చిన లి'గుడ్ లక్ సాఖీ'లిలో అంజలి వాసిరెడ్డి పాత్రలో ఆమె చూపిన సహజ భావోద్వేగం, తనదైన శైలీ నైపుణ్యాన్ని చాటింది. ప్రతి పాత్ర ఆమె చేతిలో ప్రాణం పొందుతుంది.**బిగ్ బాస్ నుంచి ఓటీటీ శిఖరాల వరకు:**వెండితెరతో పాటు డిజిటల్ ప్రపంచంలోనూ స్వేతా వర్మ ప్రకాశించారు. లి'వ్యూహం' (ప్రైమ్ వీడియో)లిలో ఆమె గంభీరమైన ప్రదర్శన, లి'త్రీ హాఫ్ బాటిల్స్' (జీ5)లిలో హాస్య చైతన్యం, లి'బియాండ్ బ్రేకప్'లిలోని నాజూకు భావోద్వేగం ఓటీటీ ప్రేక్షకులను కట్టిపడేశాయి. మరోవైపు, బిగ్ బాస్ తెలుగు సీజన్ 5లో ఆమె పాల్గొనడం ద్వారా, తెర వెనుక ఆమె సహజత్వం, నిష్కపటత తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు మరింత చేరువైంది.**మలుపులు కాదు, మైలురాళ్లు:**2024లో 'సందేహం', 'ఆపరేషన్ వాలెంటైన్', '%ూ%-99' చిత్రాలలో ఆమె నటనలోని ఆత్మవిశ్వాసం మరింత మెరిసింది. ప్రస్తుతం, 'విక్రమార్క విజయకేళి' మరియు 'సులోచన సమయం ఆసన్నం' చిత్రాల షూటింగ్‌లో ఆమె బిజీగా ఉన్నార "ప్రతి కదలికలో కళ, ప్రతి చూపులో చైతన్యం, ప్రతి చిరునవ్వులో ఒక కథ ఉంటుంది. నేను నటించను%ొ% ఆ పాత్రగా మారిపోతాను." అంటూ తన కళాత్మక దృక్పథాన్ని స్వేతా వర్మ వెల్లడించారసహజత్వం, సౌమ్యత, భావోద్వేగం %-% ఈ మూడూ స్వేతా వర్మ నటనకు జీవనాడి. ఈ పది సంవత్సరాలు ఆమె ప్రతిభకు ఒక శుభారంభం మాత్రమే, రాబోయే రోజులు ఆమె కళా ప్రస్థానంలో బంగారు పుటలు అవుతాయని సినీ పరిశ్రమ బలంగా విశ్వసిస్తోంది

# ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా ప్రభుత్వం

**● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ● ఫరూక్ నగర్ మండలానికి 54 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ● కేశంపేట మండలానికి 21మంది లబ్ధిదారులకు చెక్కులు ● హాజరైన అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 29:** ఆడపిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో వారిని ఆదుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫరూక్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఫరూక్ నగర్ మండలం, షాద్ నగర్ టౌన్, కేశంపేట మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే విధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మండల తహసిల్దార్ నాగయ్య, ఎంపీడీవో బన్సీలాల్, తదితర స్థానిక నాయకులతో కలిసి చెక్కులు జారీ చేశారు. ఫరుక్ నగర్ మండలానికి సంబంధించి 54 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేయగా, అలాగే కేశంపేట మండలానికి 21 మందికి, షాద్ నగర్ పట్టణానికి సంబంధించి మరో 50 చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు ముందుకు వెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లే విధంగా ఆర్థికంగా చేయూతను అందిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు ఉచిత బస్సు, సబ్సిడీపై సిలిండర్, రేషన్ దుకాణాలలో సన్న బియ్యం, రైతులకు ఉచిత కరెంట్, రైతు భరోసా, రుణమాఫీ, ఇలా అన్ని విధాల అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వాటిని ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. దశలవారీగా అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి తంద్ర విశాల శ్రవణ్ రెడ్డి, తహసిల్దార్ నాగయ్య, ఎంపీడీవో బన్సీలాల్, మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాల రాజ్ గౌడ్, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, ముబారక్ అలీ ఖాన్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధురాలు కనకమ్మ సేవలు మరువలేనివి

- ఆదర్శప్రాయమైన జీవితం గడిపిన కనకమ్మ
- తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి
- కుటుంబ సభ్యులకు నివాళులర్పించి, ఆర్థిక సాయం అందించిన చైర్మన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),అక్టోబర్29:** స్వాతంత్ర్య సమరయోధురాలు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి భిక్షంగౌడ్ మాతృమూర్తి అయిన తాళ్లపెల్లి కనకమ్మ సేవలు మరువలేనివని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.ఆమె ఆదర్శప్రాయమైన జీవితం గడిపి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు.ఇటీవల మృతి చెందిన కనకమ్మ కి బుధవారం డివిజన్ కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో ఉన్న వారి స్వగృహంలో ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి నివాళులర్పించారు.కనకమ్మ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు భిక్షంగౌడ్‌ను ఓదార్చి, వారికి ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ....ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నదే ముఖ్యమని తెలిపారు. ఉన్న ఒక్క జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆ కోవకు చెందిన మాతృమూర్తి కనకమ్మ అని కొనియాడారు.ఆమె భర్త మరణించినా అధైర్యపడకుండా, విలువలు, క్రమశిక్షణతో సంతానాన్ని పెంచి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.కనకమ్మ అకాల మరణం కుటుంబానికి, సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,బిజ్జాల వరప్రసాద్,తన్నేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జీపీఓల నూతన కమిటీకి తహశీల్దార్ అభినందనలు

- జీపీఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- జీపీఓ సంఘం మండల అధ్యక్షుడి బండి విజయకుమార్
- ప్రధాన కార్యదర్శిగా కొక్కు రవి ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),అక్టోబర్ 29:** తొర్రూరు మండల గ్రామ పాలనాధికారుల (జీపీఓ) సంఘం నూతన కార్యవర్గాన్ని డివిజన్ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని తహశీల్దార్ గడీల శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.నూతన కమిటీలో మండల అధ్యక్షులుగా బండి విజయకుమార్ మరియు ప్రధాన కార్యదర్శిగా కొక్కు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులు జెల్ల స్రవంతి,కోశాధికారి పెండెం రేణుక వీరితో పాటు ఎస్కే జానీ,జి.అచ్చయ్య,ఏ.ప్రసన్నకుమార్,సుంకరి సుధాకర్, కొడుదుల నారాయణ, తప్పెట్ల వెంకన్న,గుర్రాల విద్యాసాగర్, సిద్ధన బోయిన రమేష్, జి. లావణ్య,బి.లలితలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విజయకుమార్ మరియు ప్రధాన కార్యదర్శి రవి మాట్లాడుతూ... నూతన కమిటీ జీపీఓల సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ప్రభుత్వం జీపీఓల నియామకంతో ముఖ్యంగా భూ సమస్యలను పరిష్కరించాలని సంకల్పించిందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా తాము నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.తమ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్దవంగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ విజ్ఞప్తి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం), అక్టోబర్29:** మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా పెద్దవంగర మండల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తమ భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలోని చెరువులు, కుంటలు ఇప్పటికే అలుగు పారుతున్న నేపథ్యంలో, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు అని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు బయటకు రావాలి అని అన్నారు.మీ రక్షణ మా బాధ్యత మీరు క్షేమంగా ఉండటమే మా ధ్యేయం క్లిష్ట పరిస్థితుల్లో పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అని ఎస్సై ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు.ప్రజలు పోలీసులకు సహకరించి, భద్రతకు సంబంధించిన అన్ని హెచ్చరికలను పాటించాలని ఆయన కోరారు.

# రహదారి తెగివేత...ట్రాఫిక్ నిలిపివేత

- మండలంలో స్తంభించిన జనజీవనం
- తొర్రూరు-నర్సంపేట రహదారిపై రాకపోకలు బంద్
- తొర్రూరు ఎస్సై బి.అంజమ్మ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం), అక్టోబర్29:** మొంథ తుఫాను తీవ్ర ప్రభావం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు, తొర్రూరు మండలంలో జనజీవనం స్తంభించింది.మండల పరిధిలోని తొర్రూరు–నర్సంపేట ప్రధాన రహదారిపై అమ్మాపురం గ్రామ సమీపంలో గల బొత్తల తండా వాగు ఉధృతంగా ప్రవహించడంతో రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ పరిస్థితిపై తొర్రూరు ఎస్సై బి. అంజమ్మ మాట్లాడుతూ...ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మోస్తరు నుంచి భారీ వర్షాల కారణంగా వాగు నీరు రహదారిపైకి చేరి, రహదారిలో కొంత భాగం తెగిపోయిందని తెలిపారు. తండా వాగులో నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నందున, ప్రజలు ఎవరూ కూడా తొందరపడి వాగును దాటే ప్రయత్నం చేయవద్దని ఎస్సై బి.అంజమ్మ తీవ్రంగా హెచ్చరించారు.అమ్మాపురం వైపు, బొత్తల తండా వైపు వాహనాలు చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, వాగు ఉధృతి తగ్గే వరకు ప్రయాణాలను రద్దు చేసుకొని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై బి. అంజమ్మ, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుల్ రాజు, మధు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రహదారికి ఇరువైపులా ట్రాక్టర్లను అడ్డుగా ఉంచి వాహన రాకపోకలను నిలిపివేశారు.రానున్న మరో రెండు రోజులు కూడా వాతావరణం ఇదే విధంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి, సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బ్నిం జన్మదిన వేడుకలు

- అనగనగా,సెల్ఫీ రామాయణం పుస్తకాల ఆవిష్కరణ





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్29:** బహుముఖ ప్రజ్ఞాశాలి, రచయిత, నాట్యబాలే సృష్టికర్త, కార్టూనిస్ట్ భామిడిపల్లి నరసింహ మూర్తి (బ్నిం) జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అక్షజ్ఞా పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు కళారసికులు,సాహిత్య ప్రియులు, నాట్యగురువులు, రచయితలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సాంస్కృతిక సమ్మేళనానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.సినీగేయ రచయిత రామ జోగయ్య శాస్త్రి,మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు,సినీ దర్శకుడు ఆదిత్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ శిష్ట చంద్రశేఖర్, సింగం లక్ష్మీనారాయణ, సీనియర్ సంపాదకులు వల్లీశ్వర,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. బ్నిం ని ఘనంగా సత్కరించి,ఆయన సాహితీ, కళా సేవలను కొనియాడా రు. **త్రిపుల్ బుక్ ఆవిష్కరణ:** వేడుకలో భాగంగా మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. బ్నిం రచనలు: బ్నిం రచించిన అనగనగా (కథా సంపుటి),సెల్ఫీ రామాయణం పుస్తకాలను ప్రధాన అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.అదే సందర్భంలో రచయిత్రి కరవాడి సరస్వతి రాసిన అమ్మ మనసు పుస్తకాన్ని బ్నిం ఆవిష్కరించారు. బ్నిం కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...ఆయన నృత్య, సాహిత్య, కళారంగ సేవలను ప్రశంసించారు.ఈ అద్భుతమైన సాంస్కృతిక వేడుకను విజయవంతంగా నిర్వహించిన అక్షజ్ఞా పబ్లికేషన్స్ బృందానికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు.



# “మొంథా” తుఫాను కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తొలి అక్షరం/నల్గొండ అక్టోబర్ 29:** అత్యవసరమైతే తప్ప ఇల్లు వదిలి బయటకు రావద్దు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి. ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ స్తంభాలు,విద్యుత్ వైర్ల చెంతకు వెళ్లవద్దు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పడిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ప్రజలు ఎవరు ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రదేశాలలో ఉండాలి. “మొంథా” తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లాలోని పాఠశాలలు,అంగన్వాడీలకు స్థానిక సెలవు. భారీ వర్షాల పై జిల్లా కలెక్టరేట్ లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ ఏర్పాటు. వర్షాల కు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 18004251442 కు సంప్రదించవచ్చు.

# భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలి: ఎస్సై డి వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/నల్గొండ అక్టోబర్ 29:** మెంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వేములపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు సూచించారు. ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని చెప్పారు. రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దన్నారు.గ్రామాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతాల్లో ఉండవద్దని కొందరు యువకులు చెరువులు వాగుల్లో ఈతకు, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు.ముఖ్యంగా గొర్రెల కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్100 ద్వారా పోలీసులకు సంప్రదించాలని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు మండల ప్రజలకు సూచించారు. మూడురోజులపాటు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను చెరువుల వద్దకు పంపవద్దని, గ్రామాల్లో ఇండ్ల వద్ద కరెంటు వైర్లకు తాకవద్దని సూచించారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**తొలి అక్షరం/ఖమ్మం అక్టోబర్ 29:** తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. అత్యంత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని కలెక్టర్ సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- నాణ్యతతో కూడిన పనులు చేపట్టి పూర్తి చేయాలి
- పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు రిటైర్డ్ ఐఏఎస్






**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 29 :** వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు, పలుచోట్ల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని, ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మేడారం అమ్మ వాళ్ళని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని, ప్రస్తుతం చేస్తున్న పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్ అండ్ బి, పి ఆర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి**

**ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలి**

**ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలలో పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**




**తొలి అక్షరం/ఖమ్మం అక్టోబర్ 29 :** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘూట్, గణేష్ నిమర్జన ఘూట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# వర్ష బీభత్సం ఉధృతి

- చిన్ననగారం-ఇనుగుర్తి రహదారి నీటమునిగి మునిగింది
- చెరువులు, వాగులు పొంగిపొర్లి రహదారులపై నీటి మోత పెరిగింది.
- చిన్ననగారం గ్రామానికి చెందిన ఆర్కే మెడికల్ షాప్ అధినేత మునిగంటి రమేష్ స్పందన
- చాపల వేటకు వెళ్లే యువకులు జాగ్రత్తగా ఉండాలని సూచన
- వర్షం తీవ్రతతో రహదారుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి
- ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 29:** ఇనుగుర్తి మండలం చిన్ననగారం:ముంతా వర్షాల ప్రభావం ఇనుగుర్తి మండలాన్ని అతలాకుతలం చేస్తోంది. ఆకాశం తెరుచుకున్నట్లుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు పొంగిపొర్లుతున్నాయి. వాగులు ఉప్పొంగి రహదారులను ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా చిన్ననగారం-ఇనుగుర్తి రహదారి పూర్తిగా నీటమునిగి ప్రళయ సన్నివేశాన్ని తలపిస్తోంది. వాహనాలు, బైక్‌లు నీటి మోతలో ఇరుక్కుపోయే స్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో చిన్ననగారం గ్రామానికి చెందిన ఆర్కే మెడికల్ షాప్ అధినేత మునిగంటి రమేష్ మాట్లాడుతూ "ఈ వర్షం తీవ్రంగా కురుస్తోంది. రహదారి మొత్తంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది. చెరువులు, వాగులు మత్తడి పోస్తున్నాయి. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దు. ముఖ్యంగా చాపల వేటకు వెళ్లే యువకులు దూరంగా ఉండాలి. నీటి మోతలో ఒక్క క్షణం కూడా నిర్లక్ష్యం ప్రాణానికి ముప్పు తెస్తుంది," అన్నారు.రమేష్ మరింతగా పేర్కొంటూ ు "ప్రస్తుతం రహదారులపై నీరు నిలిచి ఉంది. వాహనాలు నడపడం చాలా ప్రమాదకరం. నీరు ఎంత లోతుగా ఉందో కనిపించడం లేదు. అందరూ ఇంట్లోనే సురక్షితంగా ఉండి వర్షం తగ్గే వరకు వేచి ఉండాలి," అని తెలిపారు.వర్షం ఉధృతి కారణంగా గ్రామ పరిసరాలు మొత్తం నీటమునిగిపోయాయి. కొంతమంది రైతులు పంట పొలాలు కూడా మునిగిపోయినట్లు సమాచారం. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకునే దిశగా జాగ్రత్తలు తీసుకోవాలని రమేష్ సూచించారు."మన ప్రాణాలకంటే విలువైనది ఇంకేదీ లేదు. ఈ వర్షం ఆగే వరకు సహనం పాటించాలి. ఇంట్లోనే ఉండి సురక్షితంగా ఉండండి," అని ఆయన అన్నారు.

# నగరాన్ని ముంచిన 'మొంథా' తుఫాను



- తుఫాను దాటికి అతలాకుతలమైన వరంగల్ మహానగరం
- నీట మునిగిన పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాలు
- నాలాల ఆక్రమనలతో రోడ్డుపైకి వర్షపు నీరు
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన




**తొలి అక్షరం/హన్మకొండ,అక్టోబర్ 29 :** 'మొంథా' తుఫాను ప్రభావంతో నగర వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. పలు కాలనీల్లో నివసిస్తున్న ప్రజల ఇండ్ల లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. నగరంలోని గిరి ప్రసాద్ నగర్, డీకే నగర్, లెనిన్ నగర్, బి ఆర్ నగర్, రామన్నపేట, శివ నగర్, చింతల్, ఖిలా వరంగల్, పోచమ్మ మైదాన్, డాక్టర్స్ కాలనీ, సరస్వతి కాలనీ, హంటర్ రోడ్డు సంతోషి మాత గుడి, కాశిబుగ్గ, బట్టల బజార్, కొత్తవాడ, కరీమాబాద్, తెలంగాణ కాలనీ, రంగశాయిపేట, వరంగల్ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, అండర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలన్నీ నీట మునిగాయి. మరికొన్ని ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. **ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు..** కాలనీల్లోని ప్రధాన రోడ్లు, వీధులు పూర్తిగా నీట మునిగిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వందలాది ఇండ్లలోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కారణంగా అక్కడక్కడ విద్యుత్ సరఫరా నిలిపివేయడముతో ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు. పలు ప్రాంతాల్లో తాగునీరు, నిత్యవసర వస్తువుల కొరత ఏర్పడింది. **అధికారుల చర్యలు...** ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ బృందాలు ఉదయం నుంచి సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఖిలా వరంగల్ తాహసిల్దార్ ఎండి ఇక్బాల్ మండలం పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు భోజనం వసతి కల్పిస్తున్నారు. సహాయక చర్యల్లో స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ పాల్గొన్నారు. ఎస్పీ శుభం ప్రకాష్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించే ప్రజలను అప్రమత్తం చేశారు. అత్యవసరంగా సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలకు తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తున్నారు. అవసరం లేని సందర్భాల్లో బయటకు వెళ్లకూడదని, అధికారుల సూచనలను పాటించాలని పోలీసులు సూచించారు. అత్యవసర సహాయం కోసం అధికారులు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచారు.ఈ వర్షాలు ఇంకా కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. **నాళాల ఆక్రమణ.. నగరానికి పెనుముప్పు..** నాలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు వెనకాడుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం ప్రజలలో తీవ్ర అసంతృప్తిని పెంచింది. పలు ప్రాంతాల్లో వరద పరిస్థితిని ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, అధికారులకు ఉన్నప్పటికీ, ముందస్తు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పలు కాలనీల్లో వరద నీరు మరోసారి ముంచెత్తడం వల్ల ప్రభుత్వం, మున్సిపల్ అధికారుల తడబాటు స్పష్టం అవుతోంది. కాలనీల్లో డ్రెయినేజి, సైడ్ కాలువలు ఇరుకుగా ఉండడం, వర్షం సమయంలో నీరు బయటికి చేరలేక ప్రవాహం ఉధృతంగా పెరుగుతుంది. గతంలో కూడా ఇలాంటి వరదలు రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ, స్థిరంగా శాశ్వతంగా పరిష్కారం కనుగొనడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజలు ఇలాంటి సమయంలో అధికారుల సహాయాన్ని ఆశిస్తూ వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సహాయ కేంద్రాలు తక్కువగా ఉండటం, సమాచార లోపం కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా నగరాన్ని వరద ముంపు నుంచి రక్షించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# సుప్రీంకోర్టు న్యాయవాదిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన చావరియా కరణ్ సింగ్...



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ అక్టోబర్ 29:** ఈరోజు ఎం.ఆర్.పి.ఎస్ కరీంనగర్ జిల్లా కోర్టు సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవైపై దాడికి ప్రయత్నించిన సంఘటనపై సమావేశం అక్టోబర్ 6, 2025న సుప్రీంకోర్టులో జరిగింది. ఏ న్యాయమూర్తికి శారీరకంగా హాని జరగనప్పటికీ, విచారణ సమయంలో ఒక న్యాయవాది బెంచ్ వైపు షూ విసిరాడు. న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి చేసిన వ్యక్తి సిజెఐ అధ్యక్షత వహిస్తున్న బెంచ్ వైపు షూ విసిరాడు. సుప్రీంకోర్టు న్యాయవాదిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎం.ఆర్.పి.ఎస్ కరీంనగర్ ఇంచార్జ్ – మంద రాజి మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు – అనిల్ మాదిగ, అబీవీఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు – చావరియా కరణ్ సింగ్, ఎం.ఆర్.పి.ఎస్ విప్ దండు అంజయ్య మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ కొమ్ముల రాజమలు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- త్యాగనిరతి...క్రమశిక్షణే యువతకు ఆదర్శం
- ఉప్పల్ ట్రాఫిక్ ఎస్హెచ్ఓ జి.నాగరాజు
- ప్రజల సేవలో ప్రాణాలర్పించిన పోలీసు వీరులకు ఘన నివాళి
- శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల సంస్మరణ కార్యక్రమం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్29:** ప్రజలకు రక్షణ కల్పిస్తూ, విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉప్పల్ ట్రాఫిక్ ఎస్హెచ్ఓ జి.నాగరాజు అన్నారు. బుధవారం రామంతాపూర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో నిర్వహించిన స్ఫూర్తిదాయక సంస్మరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీపీ ఆదేశాల మేరకు ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు,కాలేజీ సిబ్బంది సమక్షంలో అమరవీరుల సేవలకు పోలీసులు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ట్రాఫిక్ ఎస్హెచ్ఓ జి. నాగరాజు గారు మాట్లాడుతూ....పోలీసులు తమ సేవలో ప్రదర్శించే ధైర్యం, క్రమశిక్షణ, కష్టపడే తత్వం వంటి ఉన్నత లక్షణాలను విద్యార్థులు కూడా అలవర్చుకోవాలి అని సూచించారు.ముఖ్యంగా క్రమశిక్షణ, కఠోర శ్రమ ఉంటేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని అన్నారు.పోలీసు వీరుల త్యాగ నిరతిని స్మరించుకోవడం ద్వారా యువతలో దేశభక్తిని, సేవా దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కాలేజీ యాజమాన్యానికి, విద్యార్థులకు ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్లు ఆర్.బాబ్య నాయక్,జి.మల్లేష్, పి.సి కర్ణాకర్ ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

